
ముచ్చింతల్ సమతా స్ఫూర్తి కేంద్రం ఆవరణలో విద్యార్థుల నృత్య ప్రదర్శన


స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో విద్యార్థులతో ఎమ్మెల్యే టీ.ప్రకాష్‌గౌడ్


మైలార్‌దేవ్‌పల్లి కాలనీలో.. కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా


మణికొండ మున్సిపల్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించిన చైర్మన్ నరేందర్‌ముదిరాజ్, కమిషనర్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు


నార్సింగి మున్సిపల్ కార్యాలయం వద్ద.. చైర్‌పర్సన్ రేఖాయాదగిరి, కమిషనర్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు

రాజేంద్రనగర్: స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో మువ్వన్నెల జెండాను ఎగురవేసి వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కుల, యువజన సంఘాల ప్రతినిధులు, కాలనీ, బస్తీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

శంషాబాద్: పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా కాలనీలలో జాతీయ జెండా రెపరెపలాడింది. డీసీపీ కార్యాలయంలో డీసీపీ నారాయణరెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగమణి, పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, నార్సింగి ఏఎంసీ చైర్మన్ డి. వెంకటేష్‌గౌడ్ జాతీయ జెండాలను ఎగురవేశారు. రాళ్ల గూడ రాఘవేంద్ర కాలనీలో అసోసియేషన్ నాయకులు ఎం. శివారెడ్డి, యాదవ్, వేణుగోపాల్, కృష్ణ, శ్రీకాంత్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.


ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో.. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, కార్పొరేటర్ అర్చన



ఆదిత్య టాలెంట్ స్కూల్ వద్ద.. జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ తదితరులు


జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో.. అధికారులు


హుడా కాలనీలో.. వనం శ్రీరామ్‌రెడ్డి తదితరులు


ఉప్పర్‌పల్లి పీఆర్ ప్యాలెస్ వద్ద..సందీప్‌ముదిరాజ్ తదితరులు


ఉప్పర్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో.. ధర్మారెడ్డి, మహేష్ తదితరులు


న్యూ భవానీ కాలనీలో.. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి వేముల మల్లేష్ ,నాయకులు


రాజేంద్రనగర్‌లో.. మజ్లిస్ పార్టీ ఎమ్మెల్సీ రహమత్‌బేగ్ తదితరులు


బుద్వేల్ చౌరస్తాలో.. రజనీకాంత్‌గౌడ్, నరేష్‌యాదవ్ తదితరులు


మండలంలోని చిన్నగోల్కొండ సొసైటీ వద్ద.. చైర్మన్ దినకర్‌గౌడ్ తదితరులు


తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో జెండా వందనం చేస్తున్న డైరెక్టర్ సందీప్ శాండిల్య ,సిబ్బంది


నార్సింగి మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద.. చైర్మన్ వెంకటేశ్‌గౌడ్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు


బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న మేయర్ మహేందర్‌గౌడ్ తదితరులు


బాబుల్‌రెడ్డినగర్‌లో జరిగిన వేడుకల్లో డీఆర్‌డీఓ చైర్మన్ డాక్టర్ సతీష్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ వెంకటేష్

క్లుప్తంగా

నేడు గ్రంథాలయ భవనం ప్రారంభం

శంషాబాద్: పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ బుధవారం మధ్యాహ్నం ప్రారంభించనున్నారు. గత పదేళ్లుగా మినీస్టేడియంలో కొనసాగుతున్న గ్రంథాలయానికి ఎట్టకేలకు నూతన భవనం ఏర్పాటైంది.

సన్మానం

రాజేంద్రనగర్: స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పోలీసు సిబ్బందికి ఇచ్చే పతకానికి రాజేంద్రనగర్ బుద్వేల్ టీచర్స్ కాలనీకి చెందిన గ్రేహౌండ్స్ స్క్వాడ్రన్ కమాండెంట్ ఆత్మకూరు వెంకటేశ్వర్లు ఎంపికవడంపై కాలనీ వాసులు మంగళవారం ఆయనను ఘనంగా సన్మానించారు. కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర్లును సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా వెంకటేశ్వర్లుకు మెడల్ ఫర్ మెరిటోరియల్ సర్వీస్ సేవా పతకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

డివైడర్‌ను తొలగిస్తే ప్రమాదాలు

శంషాబాద్: పట్టణంలోని సాతంరాయి వద్ద జాతీయ రహదారి పక్కన ఇటీవల ఎన్‌హెచ్‌ఏ నిర్మాణం చేసినటువంటి డివైడర్‌ను తొలగించవద్దని స్థానికులు కోరుతున్నారు. ఓ వ్యక్తి వ్యాపారం కోసం డివైడర్‌ను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని, డివైడర్‌ను తొలగిస్తే గతంలో మాదిరిగా ప్రమాదాలు జరిగే ఆస్కారముందన్నారు.

ఫ్లెక్సీ తొలగింపు.. పోలీసులకు ఫిర్యాదు

రాజేంద్రనగర్: స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ జెండా ఉన్న ఫ్లెక్సీని అర్ధరాత్రి కొందరు వ్యక్తులు చించివేసి నిర్మానుష్య ప్రాంతంలో వేయడంతో మంగళవారం మైలార్‌దేవ్‌పల్లి లక్ష్మీగూడ హౌసింగ్‌బోర్డు కాలనీలో ఉద్రిక్తతకు దారి తీసింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను శిక్షిస్తామని హామీ ఇవ్వడంతో స్థానిక ప్రజలు శాంతించారు. వారి వివరాల ప్రకారం.. లక్ష్మీగూడ హౌజింగ్ బోర్డు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జాతీయ జెండాను చౌరస్తాలో ఎగరవేస్తారు. ఇందుకు గాను చౌరస్తా ప్రాంతంతో పాటు కాలనీ పరిసరాల్లో జాతీయ జెండాల తోరణాలను ఏర్పాటు చేసి స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ జెండాలు ఉన్న ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఐతే ఫ్లెక్సీని చింపి వేసి పక్కన పడవేయడంతో బీజేపీ మజ్దూర్ మోర్చా కన్వీనర్ అడికే రాజు మైలార్‌దేవ్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలను సేకరించి స్థానికంగా


చిరిగిన ఫ్లెక్సీని పరిశీలిస్తున్న పోలీసులు

ఉన్న సీసీ ఫుటేజీని తీసుకువెళ్లారు. నిందితులను శిక్షించాలంటూ స్థానికులు ఆందోళనకు ప్రయత్నించడంతో పోలీసులు వారిని శాంతింపజేశారు. అనంతరం జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో హౌజింగ్ బోర్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

క్రికెట్‌టోర్నీ విజేత బుద్వేల్ చంటి టీమ్


బుద్వేల్ చంటి టీమ్‌కు ట్రోఫీ అందజేస్తున్న అబ్దుల్ హమీద్, రాజేందర్‌రావు

రాజేంద్రనగర్: ఎస్‌వీటీసీ ఎమిగోస్ యూత్ క్రికెట్ టోర్నమెంట్‌లో మంగళవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో రాజేంద్రనగర్ ఫన్నీ టీమ్‌పై బుద్వేల్ చంటి టీమ్ విజయం సాధించింది. గెలిచిన టీమ్‌కు రూ.5 వేలు నగదు బహుమతి ఇవ్వగా రన్నరప్ బృందానికి రూ.2.500లు అందజేశారు. ఈ పోటీల్లో 20 టీమ్‌లు పాల్గొన్నాయని నిర్వాహకుడు రాజేందర్‌రావు తెలిపారు.

ఘనంగా మల్లేష్ జన్మదిన వేడుకలు

మణికొండ: గండిపేట మండల మాజీ ఎంపీపీ తలారిమల్లేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.


ఖానాపూర్ ప్రభుత్వ పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపిస్తున్న మాజీ ఎంపీపీ మల్లేష్

అసదుద్దీన్ ఇంటిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

రాజేంద్రనగర్: ఢిల్లీలో మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఇంటిపై దాడి చేసిన నిందితులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని రాజేంద్రనగర్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు షేక్ రియాజ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాజేంద్రనగర్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఢిల్లీలో అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే ప్రాంతంలో అసద్ ఇంటిపై దాడి జరిగినా పోలీసులు స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. మజ్లిస్ పార్టీ దేశంలో రోజురోజుకు బలమైన శక్తిగా ఎదుగుతుండడంతో జీర్ణించుకోలేక ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

చిత్తశుద్ధితో పనిచేస్తే గుర్తింపు

అత్తాపూర్: సుదీర్ఘకాలం డ్రైవర్‌గా విశేష సేవలందిస్తున్న రవిని రాజేంద్రనగర్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రవికుమార్ మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఉద్యోగమైనా అంకితభావం, చిత్తశుద్ధితో పని చేస్తే వారికి తప్పక గుర్తింపు వస్తుందన్నారు.

యువకుడి మృతదేహం వెలికితీత

శంషాబాద్ రూరల్: నీటికుంటలో పడి గల్లంతైన యువకుడి మృతదేహాన్ని పోలీసులు మంగళవారం వెలికితీశారు. కేకే బస్తీలో నివాసముండే డి.తేజ గ్రామ శివారులోని పెరుమాళ్ల కుంటలో ఈ నెల 13న గల్లంతైన సంగతి తెలిసిందే. ఈతగాళ్ల సహాయంతో గాలించి బయటకు తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా మార్చురీకి తరలించారు.

డిజిటల్ సొల్యూషన్స్ సేవల్ని విస్తృతపరుస్తాం

సాక్షి, సిటీబ్యూరో: ఎస్‌ఎమ్‌ఇలలో 58 శాతం బుక్ కీపింగ్, ఇన్‌వాయిసింగ్, సాంకేతికతను స్వీకరించడం అకౌంటింగ్ సిస్టమ్‌ని అప్‌గ్రేడ్ చేయడం వంటివి ఇప్పటికీ సవాలుగా భావిస్తున్నాయని ప్రముఖ డిజిటల్ బిజినెస్ ఫైనాన్షియల్ వేదిక టైడ్ ఇండియా వెల్లడించింది. నగరంతో పాటు పలుచోట్ల నిర్వహించిన అధ్యయన ఫలితాలను అనుసరించి.. రాష్ట్రంలోని చిన్న, మధ్యతరహా వ్యాపారులు (ఎస్‌ఎమ్‌ఇలు) కోసం డిజిటల్ సొల్యూషన్స్ సేవల్ని విస్తృతపరచనున్నట్టు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఇన్‌వాయిసింగ్ ప్రక్రియలను ఆప్టిమైజ్ చేయడానికి, ఖర్చులను తగ్గించడానికి సంస్థాగత సామర్థ్యాన్ని పెంచడానికి డిజిటల్ సొల్యూషన్స్ ఉపకరిస్తాయన్నారు.

ప్రత్యేక పూజలు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ బుద్వేల్ గ్రీన్‌సిటీ ఆవరణలో ఈదమ్మ వీరభద్రస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బుద్వేల్ గ్రామ పెద్దలందరి సహాయ సహకారాలతో ఈ దేవాలయాల నిర్మాణం సాగనుందన్నారు. దేవాలయ నిర్మాణ పూజా కార్యక్రమాన్ని ఈ నెల 1వ తేదీన వేదపండితుల ఆధ్వర్యంలో చేపట్టనున్నామన్నారు.

సూత్ర ఎగ్జిబిషన్ ప్రారంభం



మాదాపూర్: ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన వస్త్రాభరణాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మాదాపూర్‌లోని హెచ్‌ఐసీసీలో మూడురోజుల పాటు నిర్వహించనున్న సూత్ర ఎగ్జిబిషన్‌ను మంగళవారం నటి తేజస్వీ మడివాడ, నిర్వాహకుడు ఉమేష్ మద్యన్‌లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ డిజైనర్లు రూపొందించిన వస్త్రాభరణాలు అందుబాటులో ఉన్నాయన్నారు.వివాహాది శుభకార్యాలకు ప్రత్యేక డిజైన్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో పలువురు మోడల్స్ పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ


వర్ధమాన్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్, విద్యార్థులు

శంషాబాద్ రూరల్: మొక్కల పెంపకం పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జేవీ రవీంద్ర అన్నారు. మండలంలోని కాచారం సమీపంలో ఉన్న వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం ఆవరణలో మొక్కలు నాటారు. అంతకుముందు జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.